క్లుప్తంగా

నేడు సీపీఐ బహిరంగ సభ

మంగళగిరి: సీపీఐ శత జయంత్యుత్సవాల్లో భాగంగా గురువారం బహిరంగ నిర్వహించను న్నట్లు పార్టీ నాయకుడు చినతిరుపతయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతబ స్టాండ్ సెంటర్‌లోని సీపీఐ కార్యాలయం వేము లపల్లి శ్రీ కృష్ణ భవన్‌లో సభ నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శివాలయంలో భవానీల ఇరుముడులు



తాడేపల్లిరూరల్: మంగళగిరి పట్టణ పరిధిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో భవానీ భక్తులు బుధవారం ఇరు ముడులతో దుర్గమ్మ సన్నిధికి బయలుదేరారు. మంగళగిరి రూరల్ పరిధిలోని పలు గ్రామా లలో వివిధ దేవాలయాలలో భవానీ భక్తులు భక్తిశ్రద్ధలతో గురుభవానీలతో ఇరుముడులు కట్టించుకుని విజయవాడ కనకదుర్గమ్మ సన్ని ధికి బయలుదేరి వెళ్లారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

మేడికొండూరు: మండల పరిధిలోని పేరేచ ర్లలో ఇంటెల్ హైస్కూల్ వద్ద ఈనెల 26, 27 తేదీల్లో మాదాల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరు జయకుమార్ బుధవారం తెలిపారు. వైద్య శిబిరంలో ప్రముఖ గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ ఐ.మారుతి ప్రసాద్, డాక్టర్ జి.దీప్తి రోగులకు వైద్య సేవలు ఉచితం గా అందిస్తారని వెల్లడించారు. వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



తెనాలిఅర్బన్: ఫిలడెల్ఫియా చర్చి ఆధ్వర్యం లో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండ ర్‌ను బుధవారం పాస్టర్ చిలువూరి నతాని యేల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్‌లో ప్రతి రోజు చదువుకునేందుకు దేవుని వాఖ్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారీసుపేట రెండు గేట్ల మధ్యలోని చర్చి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పినపాటి స్టీవెన్‌బాబు, కూచిపూడి నీలాంబరం, ప్రసాద్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పూడుకుపోతున్న పాటి కాల్వ

తెనాలిరూరల్: ప్రభుత్వ శాఖల మధ్య సమన్వ యలోపం కారణంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నీరు రాకపోవడంతో రైతన్నలు, పంట కాల్వ మురుగమయంగా మారడంతో దోమల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నీటిపారుదల, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయలోపానికి పాటి కాల్వ నిదర్శనంగా ఉంది. పశ్చిమ డెల్టాకు సాగు నీరందించే ప్రధాన కాల్వల్లో ఒక టైన తూర్పుకాల్వ నుంచి మండలంలోని కొత్త పాలెం వరకు వేళ్లే ఈ సాగునీటి కాల్వ ఐతా నగర్ గుండా ప్రయాణిస్తుంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురుగుమయంగా మారింది దీని గురించి అటు నీటిపారుదల శాఖ అధికారులు కానీ ఇటు పురపాలక అధికా రులు కానీ ఎవరూ పట్టించుకోవట్లేదు. సుమారు 400 ఎకరాలకు సాగునీరు అంది స్తుంది. పట్టణ శివారు ప్రాంతాల్లోని పొలా లతో పాటు నేలపాడు, బుర్రిపాలెం గ్రామాల పరిధిలో ఉన్న పొలాలకు ఈ కాల్వ ద్వారా సాగునీరు అందుతుంది. పట్టణ పరిధిలో ఉం దంటూ నీటిపారుదల శాఖ, సాగునీటి కాల్వ అంటూ పురపాలక సిబ్బంది దీని గురించి పట్టించుకోవడం మానేశారు. ఐతానగర్ పరి ధిలో మురుగునీరంతా ఈ కాల్వలోకే వదులు తున్నారు. చెత్తచెదారాన్ని కాల్వలోనే పడేస్తు న్నారు. ఫలితంగా కాల్వ మురుగుమయంగా మారి దోమలకు ఆలవాలంగా తయారయిం ది. దీని కారణంగా ఐతానగర్‌లో దోమలు విప రీతంగా ఉన్నాయి. ఇళ్లలో ఉండలేకపోతున్నా మంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కాల్వ వెంబడి ఉన్న ఇళ్ల నుంచి చెత్త, ప్లాస్టిక్ కవర్లు, పాడి ఉన్న ఇళ్ల నుంచి పెంట కుప్పలను ఈ కాల్వలో పడేస్తుండడంతో కాల్వలో నీటి పారుదలకు వీలు లేకుండా పూడుకుపోతోంది. అయినా పట్టించుకునే వారే లేకుండాపోయారు. అయితే ప్రజల్లోనూ మార్పు రావాలని అధికారులు అంటున్నారు. సాగునీటి కాల్వలో చెత్త వేయకుండా ఉండే బాధ్యత ప్రజలదేనంటున్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

లక్ష్మీపురం: ద్విచక్ర వాహనం చోరీపై పట్టా భిపురం పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. దేవాపురం 2వ లైన్ ప్రాంతా నికి చెందిన ఉట్ల ఈశ్వర్ ప్రసాద్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో పని చేస్తాడు. ఈ నెల 7న అతడి వాహనాన్ని అన్నయ్య తీసుకెళ్లాడు.పని ముగి సిన తర్వాత ఇంటి బయట పార్కింగ్ చేసి తాళం వేయడం మరిచిపోయాడు. మరుసటి రోజు ఉదయం లేచి చూసే సరికి వాహనం కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా కనిపించకపోవడంతో బాధితుడు ఈశ్వర్ ప్రసాద్ బుధవారం రాత్రి పట్టాభిపురం పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



బడేపురం ఆర్‌సీఎం చర్చిలో సందేశం ఇస్తున్న విచారణ గురువులు ఫాదర్ రాయన్న



తాడికొండ లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సుధాకర్‌రావు



శాంతి దూత మినిస్ట్రీస్ చర్చిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వేమారెడ్డి



తాడేపల్లిలో భక్తులకు సందేశం ఇస్తున్న సంఘ కాపరి

మంగళగిరి: నగరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. పార్కురోడ్డులోని శాంతి దూత మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ శాంతి ప్రేమల స్వరూపుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ప్రేమతో అందరిని అక్కున చేర్చుకోవాలనేది ఏసు క్రీస్తు సందేశమన్నారు. ప్రపంచ శాంతి కొరకు క్రీస్తు సందేశాన్ని అందరూ పాటించినప్పుడు ప్రపంచం లో శాంతి నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు కె రూఫస్, కేకే రవికుమార్, ఎం.సు. దీర్, వీఆర్‌కే చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తాడికొండ: క్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్‌ను భక్తి శ్రద్ధల నడుమ వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తాడికొండ, తుళ్లూరు మండ లాల్లోని పలు గ్రామాల్లోని చర్చిలను విద్యుత్ కాం తులతో అలంకరించడంతో కొత్త శోభను సంతరిం చుకున్నాయి. ఈ సందర్భంగా తాడికొండ లూథరన్, బాప్టిస్టు చర్చిలలో బాలయేసు జననాన్ని సూచిస్తూ విద్యుత్ కాంతులతో కూడిన ప్రభను అలంకరించి ప్రత్యేక వాహనంలో గ్రామం



ముగ్గురోడ్డులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

లో ఊరేగింపు నిర్వహించి ప్రజలకు ఆశీర్వచనాలు అందజేశారు. అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేకును కత్తిరించి సంబరాలు నిర్వహించారు. తాడికొండ లూథరన్ దేవాలయం లో రెవరెండ్ నల్లపు సుధాకర్‌రావు క్రిస్మస్ సందే శాన్ని అందించగా, బడేపురం ఆర్‌సీఎం చర్చిలో నూజివీడు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ మల్లవరపు రాయన్న, పెదపరిమి విచారణ గురు వులు రెవరెండ్ ఫాదర్ వదినే ప్రకాష్ సందేశం అం దించారు.

అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధి లోను, దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామగ్రా మాన మంగళగిరి పట్టణ, రూరల్ పరిధిలో వాడవా డలా క్రిస్మస్ వేడుకలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్రీస్తు రాక కోసం భక్తులు పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని పురాతన చర్చి అయిన ఎ.ఇ.ఎల్.సి. చర్చిలో పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 1వ వార్డులో ఉన్న రక్షణమాత ఆలయంలో పాస్టర్ పెదబొట్ల జోషి ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. ముగ్గురో డ్డులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సంఘ కాపరి కేకే రవికుమార్ తమ సందేశాలను అందజేశారు. ప్రాతూరు, గుండిమెడ, ఉండవల్లి, పెనుమాక, చిర్రావూరు, మెల్లెంపూడి, కొలనుకొండ వడ్డేశ్వరం, ఇప్పటం గ్రామాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దుగ్గిరాల గ్రామ పరిధి, పెదపాలెం , చిన్నపాలెం, రేవేంద్రపాడు, తుమ్మపూడి, చిలు వూరు, తదితర గ్రామాల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించి పాస్టర్లు భక్తులకు తమ సందేశా లను అందజేశారు.

చినకాకానిలో....

చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొప్పురావూరు ది పెంతకోస్తు మిషన్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. క్రిస్మస్ కేక్‌ను షైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్స్ పంపిణీచే శారు. కార్యక్రమంలో రాము, దయమంతి, తేజ పాల్గొన్నారు.



చినకాకాని షైన్‌లో చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



కొవ్వొత్తులు వెలిగిస్తున్న చిన్నారులు



ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

కార్మికుల సమస్యను మంత్రి లోకేష్ పరిష్కరించాలి



తాడేపల్లిరూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మి కుల సమస్యను మంత్రి నారా లోకేష్ పరిష్క రించాలని సీఐటీయూ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. బ్రహ్మానందపు రంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షకు బుధ వారం మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అయినా కారి ్మకులు పట్టుదలతో దీక్ష నిర్వహించడం అభినం దనీయమని అన్నారు. 42 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా యాజ మాన్యం స్పందించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కార్మికుల సమస్యను సామరస్యంగా పరిష్క రించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఏ ఫ్‌టీయూ నాయకులు కె.ఆదినారాయణ, పోరాట కమిటీ కన్వీనర్ కె. స్టీవెన్, బి.అం కయ్య, ఎం.ఆశీర్వాదం, గురవయ్య, రమాదే వి, దుర్గా భవాని, తుపాకుల నాగేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, ఖాసిం పాల్గొన్నారు.

ఇద్దరు రైల్వే ఉద్యోగులకు జాతీయ అవార్డులు

లక్ష్మీపురం: సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ఇద్దరు ఉద్యోగులు జాతీయ అవార్డులు అందుకున్నారు. న్యూఢి ల్లీలో ఈనెల 21న జరిగిన 69వ వారోత్సవాల కార్యక్రమంలో అతి విశిష్ట రైలు సేవా పుర స్కారాలను సీనియర్ డివిజనల్ ఇంజినీర్ కో ఆర్డినేషన్ జవ్వాది వెంకట అనూష, డివిజన్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ పి.ఆదినారాయణలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా అందుకున్నట్లు డీఆర్ఎం రామకృష్ణ తెలిపారు. విధుల్లో శ్రద్ధతో పాటు డివిజన్ అభి వృద్ధికి కృషి చేసినందుకు గాను గుర్తించి అవా ర్డులను అందుకున్నారని ఆయన వివరిం చారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేసే ప్రతి ఒక్క రికీ రైల్వే శాఖ గుర్తింపు తప్పకుండా ఉంటుం దని తెలిపారు. అనంతరం అతి విశిష్ట రైల్వే పురస్కారాలు అందుకున్న ఇద్దరిని ఆయన అభినందించారు.

మొక్కజొన్న దిగుబడిపై 'కత్తెర'

- దిగుబడిపై పడే అవకాశం
- మొలక దశలో ఎదగనీయని లద్దె పురుగు
- పెరుగుతున్న పెట్టుబడి

ఫిరంగిపురం: పత్తి పంట వేసిన రైతులు వాతావ రణ ప్రభావం, పురుగు ఉధృతితో పంట దిగుబడి తగ్గడంతో రైతులు కోలుకునేందుకు మొక్కజొన్న పంట వేశారు. వేసనప్పటి నుంచి వాతావరణ ప్రభావంతో లద్దెపురుగు, కత్తెరపు రుగు ఉధృతితో అధిక పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ఫిరంగిపురం , రేపూడి, వేమవరం, నుదురుపాడు, 113 తాళ్లూరు, బేతపూడి, యర్రగుంట్లపాడు, కండ్రిక గ్రామాల్లో 350 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. గొర్రుతోలేందుకు, బోదెలుకు, నాటి నందుకు, విత్తనాల కొనుగోలుకు, గడ్డిమందు, బలం మందు, కౌలుతో కలుపుకొని ఎకరానికి ఇప్పటి వరకు సుమారు రూ.30 వేలు వరకు ఖర్చు చేశారు.

పంటను ఆశించిన లద్దెపురుగు..

పంట మొలక దశలోనే లద్దె పురుగు ఆశించింది. దీంతో పురుగు మందులు వాడి పంట ఎదు గుతున్న సమయంలో కత్తెర పురుగు వచ్చి మొవ్వల పెరుగుదలను నిర్వీర్యం చేస్తోంది. దీం తో దాని నివారణకోసం గుళికలు వాడుతున్నారు.

వ్యవసాయ అధికారులు కనిపించరే....

పలుగ్రామాల్లో రబీలో వేసిన మొక్కజొన్న పం టకు సంబంధించి లద్దెపురుగు, కత్తెర పురుగు ఆశించినా వ్యవసాయ అధికారుల నుంచి తగిన సూచనలు, సలహాలు అందడంలేదనే వాదనలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. మందుల దుకా ణాదారులు సూచించిన మందులు తెచ్చి వాడు తున్నామని చెబుతున్నారు. ఎంత వాడుతున్నా



మొక్కజొన్న పంట

వాతావరణ ప్రభావంతో పురుగు ఉధృతి తగ్గక పోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వే షిస్తున్నారు. కొన్ని చోట్ల పూర్తిగా పంట దెబ్బ తిన్న రైతులు పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో మరలా దున్ని విత్తనాలు వేస్తున్నారు.

తగ్గనున్న దిగుబడి..

ఎకరాకు 45 నుంచి 50 క్వింటాలు దిగుబడి వస్తుందని భావిస్తున్న సమయంలో పురుగు ఉధృతి కారణంగా 35 క్వింటాలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. దీని ద్వారా సరైన ఆదాయం రాని పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు.

వాతావరణం చల్లగా ఉంటుండంతో పంట ఎదు గుదల తగ్గి పురుగు ఉధృతి పెరుగుతుందని రైతులు అంటున్నారు. దీనిపై ఏఓ వాసంతిని వివరణ కోరంగా పంట వేసిన రైతులు జాగ్రత్తగా పంట గమనించి సరైన మందులు వేసుకోవాలని కోరారు. రెండు కిలోల బెల్లం, పది కిలోల



మందు కొడుతున్న కూలీలు

తవుడు తీసుకొని ఒక లీటరు సువాక్రాన్ మం దుతో కలిపి చిన్నచిన్న ఉండలుగా తయారు చేసుకోని పొలంలో చల్లు కోవాలని దీనిద్వారా కత్తెర పురుగు నివారణ సాధ్యమవుతుందని చెప్పారు.

పెట్టుబడి పెరిగింది



పది ఎకరాలు కౌలుకు తీసుకొని పంట వేశా. కత్తెర పురుగుతో ఇప్పటికే గుళికల మందులు వాడాను. వాతావరణం తేమగా ఉంటే పురుగు ఉధృతి తగ్గేలా లేదు. పెట్టుబడి పెరిగేలా ఉంది. దిగుబడి కూడా తగ్గేలా ఉంది. వ్యవసాయ శాఖ నుంచి ఎటువంటి సూచనలు అందడంలేదు. –వెన్నా శేఖరరెడ్డి, ఫిరంగిపురం

కత్తెర పురుగుతో తిప్పలు



పత్తి పంట దెబ్బతినడంతో పీకివేసి దాని స్థానంలో మొక్కజొన్న మూడు ఎకరాల్లో వేశా. కత్తెర పురుగు ఎక్కువ కావడంతో గుళికలు వాడాను. అయినా పురుగు తగ్గని పరిస్థితి. దిగుబడులు తగ్గేలా ఉన్నాయి.

–భీమవరపు సాంబిరెడ్డి, నుదురుపాడు

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

మంగళగిరి: నీతి నిజాయతీకి దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు మాజీ దేశ ప్రధాని వాజ్ పేయి అని బీజేపీ యువమోర్చా నాయకుడు కొం డా నవనీత్‌కృష్ణారెడ్డి కొనియాడారు. బుధవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా నగర పరిధిలోని నవులూరు ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో నాయకుడు నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు

తాడేపల్లిరూరల్: దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయి శత జయంతి వేడుకలను ఎంటీఎంసీ పరిధిలోని నవులూరు మక్కేవారి పేటలో బీజేపీ సీనియర్ నాయకులు బొక్కా నరసింహం ఆధ్వర్యం లో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నవనీత్ కృష్ణా రెడ్డి, జవ్వాది అమ్మయ్య చౌదరి, తుల్లిమిల్లి శ్రీనివాసరావు, మార్నెళ్ల సాంబశి వరావు, కాంద్రుభాను కిషోర్, టంకశాల ఈశ్వర్ నాయుడు, మొండి వీరబాబు, తుమ్మ శ్యామ్, శివ



వాజ్‌పేయి చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పాల్గొన్నారు.

దుగ్గిరాలలో....

దుగ్గిరాల పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు కొంగర జోగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజ యంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి గణేష్, కె.రవీంద్ర రావు, టి.శ్రీధర్, చిన్నం కిషోర్, కొంగర సుధీర్ బాబు, పి.రాజారావు, శేషగిరి, ఉమా మహేశ్వర శర్మ, సిద్ధార్థ, అయ్యప్ప నాయక్, రామమోహన రావు పాల్గొన్నారు.

ఆదర్శ స్వాతంత్ర్యయోధురాలు కల్లూరి తులశమ్మ

114వ జయంతి రోజున కాంస్య విగ్రహం వద్ద నివాళి

తెనాలి: రూరల్ మండల గ్రామం పెదరావూరుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్యయోధురాలు కల్లూరి తులశమ్మ 114వ జయంతిని బుధవారం గ్రామ స్తులు ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద నున్న తులశమ్మ కాంస్య విగ్ర హానికి పుష్పాంజలి ఘటించారు. గ్రామంలోని పేద లకు దుప్పట్లను పంపిణీ చేశారు. జిల్లా కేంద్ర సహ కార బ్యాంక్ మాజీ అధ్యక్షుడు మారౌతు సీతా రామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట కాలంలో గాంధీజీ బ్రహ్మచర్యం, సత్యపాలన వంటి సూత్రాలకు ఆకర్షితురాలైన తులశమ్మ స్వరాజ్య పోరాటానికి అంకితమైనట్లు గుర్తుచేశారు. అప్పటికే వివాహితగా ఉన్నప్పటికీ భర్తను ఒప్పించి, ఆయ నకు మళ్లీ పెళ్లి చేసి, తాను వివాహ బంధనాల నుం చి విముక్తురాలైనట్లు చెప్పారు. బంగారు నగలను పరిత్యజించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటం లో జైలుజీవితం అనుభవించిన త్యాగశీలిగా చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఖద్దరు వస్త్రాలను విక్రయిస్తూ, వచ్చిన కమీ



తులశమ్మ కాంస్య విగ్రహం వద్ద నివాళి

షనుతోనే జీవించారనీ, గాంధీజీ మార్గం నుంచి ఇసుమంతైనా పక్కకు రాని ధీరవనితగా పేర్కొ న్నారు. ఆ మహనీయురాలు పెదరావూరు గ్రామ స్తురాలు కావడం గర్వకారణమన్నారు. చివరి రోజుల్లో తులశమ్మ ఆలనా పాలనా చూసిన శాఖమూరి తిమ్మా నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొ న్నారు. తులశమ్మతో తమ కుటుంబానికి గల అనుబంధాన్ని తిమ్మానాయుడు వివరించారు. గ్రామ ప్రముఖులు పాలడుగు సురేంద్ర. కొడాలి పూర్ణచంద్రరావు, రాంబాబు, తులసమ్మ బంధు వులు, అభిమానులు పాల్గొన్నారు.

పెనుగొండ 'దీపిక' తెలుగు సాహిత్యానికి కరదీపిక

లక్ష్మీపురం: పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన 'దీపిక' తెలుగు సాహిత్యానికి కరదీపిక అని అవ గాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో బుధవారం విద్యావేత్త ఆర్. రాము అధ్యక్షతన లక్ష్మీనారాయణ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా శివ రామిరెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్లకు పైగా తాను నమ్మిన అరసంలో కొనసాగుతూ కార్యకర్తగా, నాయకుడిగా, రచయితగా పెనుగొండ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ పుర స్కారం దక్కడం ఆయన ప్రతిభకు తగిన గుర్తిం పుగా పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ పెనుగొండ అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావటంతోనే ఏనాడో ఖ్యాతి వచ్చిందన్నారు. నేడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో ఆయన ఖ్యాతి మరింత పెరిగిందని తెలిపారు. సత్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు నాట సాంస్కృతిక పునరుజ్జీవనానికి అరసం, విరసం వంటి సంస్థలు చేసిన కృషి ఫలితంగా బల మైన అభ్యుదయ సాహిత్య పునాదులు పడ్డాయని, నేటి తరం వాటిని మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో సాహితీ సమాఖ్య కార్య దర్శి ఎస్.వి.ఎస్ లక్ష్మీనారాయణ, రైతు నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, రచయిత జొన్నలగడ్డ రామారావు, ఆలోకం పెద్దబ్బాయి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో కూటమి ప్రభుత్వం ఆగ్రహానికి గురి కాకతప్పదని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11వ వేతన సవరణ సంఘ గడువు ముగిసి 17 నెలలు కావస్తున్నా, నూతన పీఆర్సీ చైర్మన్‌ను నియమించకపోవడం సరికాదన్నారు. తక్షణమే నియమించి, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి యాక్షన్ ప్లాన్ పేరుతో సెలవు రోజుల్లోనూ పని చేసేలా ఉపాధ్యాయులపై అనవసర ఒత్తిడి తగదని, వివిధ రకాల ఆన్‌లైన్ యాప్‌ల డేటా నమోదును పూర్తిగా తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయు లను తరగతి గదికి దూరం చేసే విధంగా ఉన్న బోధనేతర పనులు అప్పగించవద్దని తెలిపారు. పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలతో పాటు మెడికల్ బిల్స్ బకాయిలను నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా తక్షణమే విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. సమగ్రశిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ మంజూరుతో పాటు ఎంటీఎస్ ఉపా ధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయని పక్షం లో దశల వారీగా ఉమ్మడి కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు.